సాక్షి
అనంతపురం

శనివారం । 26 । ఆగస్టు । 2023



చీనీ టన్ను రూ.17,500

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.17,500 పలికాయి.



టీటీడీ సభ్యునిగా అశ్వర్థనాయక్

తిరుమల తిరుపతి దేవస్థానములు (టీటీడీ) పాలకమండలి సభ్యునిగా అనంతపురం వాసి, రిటైర్డు రైల్వే మేనేజర్ అశ్వర్థనాయక్‌కు చోటు దక్కింది.

గరిష్టం/కనిష్టం 36.9°/22.7°

జిల్లా అంతటా శుక్రవారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలికపాటి వర్షం కురిసింది.

న్యూస్‌రీల్

వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీదే విజయం

- జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య



పైలా నరసింహయ్యను సన్మానిస్తున్న విప్ కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయదుందుభి మోగించి, అధికారం చేపడుతుందని జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య స్పష్టం చేశారు. శుక్రవారం డీ హీరేహాళ్ మండలం మలపనగుడిలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డితో పాటు పైలా పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడిగా మరోమారు పైలా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రభుత్వ విప్, పార్టీ నాయకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. పార్టీ విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం పైలా విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఒక పార్లమెంట్ స్థానంతో పాటు ఎనిమిది అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్‌సీపీ కై వసం చేసుకుని క్లీన్‌స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మద్యం, నాటుసారా నియంత్రణకు చర్యలు



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

అనంతపురం శ్రీకంఠం సర్కిల్: ఇతర రాష్ట్రాల మద్యం, నాటుసారా నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఎస్పీ శ్రీనివాసరావు 'సెబ్' అధికారులను ఆదేశించారు. శుక్రవారం డీపీఓలోని పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో 'సెబ్' విభాగం అధికారులతో ఎస్పీ నెలవారీ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మద్యం, ఇసుక, గంజాయి తదితర మత్తు పదార్థాల అక్రమాలపై నమోదైన కేసుల్లో ఇంకా అరెస్టు కాని నిందితులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. నిందితులు అరెస్టు కాని కేసులు, గంజాయి, ఇతర రాష్ట్రాల లిక్కర్, నాటుసారా, గేమింగ్ కేసులపై లోతుగా సమీక్ష చేశారు. కేసుల ఛేదింపులో పురోగతి సాధించాలన్నారు. ప్రధానంగా సరిహద్దుల్లో నిఘా పెంచి, ఇతర రాష్ట్రాల లిక్కర్ అక్రమంగా ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నాటుసారా ప్రభావిత ప్రాంతాల్లో నాటుసారా తయారీ, విక్రయం, సరఫరాతో ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో 'సెబ్' అదనపు ఎస్పీ రామకృష్ణ, పలువురు సీఐలు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓగా నాగరాజుకు బాధ్యతలు



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉద్యోగులు

రాప్తాడురూరల్: జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ)గా అసిస్టెంట్ డైరెక్టర్ వి.నాగరాజుకు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డీఈఓ సాయిరామ్ ఇటీవల అనారోగ్యానికి గురై బెంగళూరులో చికిత్స పొందుతున్న సంగతి విదితమే. ఈ క్రమంలో ఏడీ నాగరాజును డీఈఓగా నియమించారు. ఏడీ కృష్ణయ్య, సూపరింటెండెంట్లు శ్రీనాథ్, ఆదినారాయణ, సీనియర్ అసిస్టెంట్ పార్థసారథి, ఇతర ఉద్యోగులు నాగరాజుకు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఉత్తమ టీచర్ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

రాప్తాడురూరల్: జిల్లాస్థాయి 'ఉత్తమ ఉపాధ్యాయ-2023' అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ నాగరాజు సూచించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తులను ఈ నెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మండల విద్యాశాఖ అధికారులకు అందజేయాలని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులను ఎంఈఓలు పరిశీలించి రిమార్కులతో ఈ నెల 29లోగా డీఈఓ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. అవార్డుల కోసం దరఖాస్తు చేసుకునే టీచర్లకు కనీసం 10 ఏళ్ల బోధనానుభవం ఉండాలని తెలిపారు. గతంలో ఈ అవార్డు పొంది ఉంటే దరఖాస్తు చేయడానికి అనర్హులన్నారు. దరఖాస్తుదారుపై ఎలాంటి క్రిమినల్ కేసులు, ఆర్టికల్ ఆఫ్ చార్జెస్, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యలు ఉండకూడదని స్పష్టం చేశారు. గతంలో ఎవరైనా జాతీయ అవార్డుకోసం దరఖాస్తు చేసి ఉంటే కూడా అనర్హులని పేర్కొన్నారు.

ఆటోవాలా.. ఆనంద హేల

- వరుసగా ఐదో విడత వైఎస్సార్ వాహన మిత్ర పథకం అమలు
- ఈ నెల 31న ఆర్థికసాయం అందించనున్న ముఖ్యమంత్రి జగన్
- గతేడాది కన్నా ఈసారి ఎక్కువమందికి ప్రయోజనం

సంవత్సరాల వారీగా వాహనమిత్ర పథకం అమలు

సంవత్సరం	లబ్ధిదారులు	ఆర్థికసాయం (రూ.కోట్లలో)
2019-20	11,301	11.30
2020-21	13,207	13.20
2021-22	12,744	12.74
2022-23 (జిల్లాల విభజన తర్వాత)	8,093	8.09
2023-24	9,360 (ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు)	



అనంతపురం సెంట్రల్: మాట తప్పం.. మడమ తిప్పం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల అమలులో నిరూపించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఆటో, మ్యాక్సీక్యాబ్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు అండగా నిలుస్తున్నారు. వైఎస్సార్ వాహన మిత్ర పథకం ద్వారా ఏటా రూ.10వేల సాయం అందిస్తున్నారు. దేశంలోనే ఆటో డ్రైవర్లకూ ప్రత్యేకంగా ఓ సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత ఏపీ సీఎం జగన్‌కే దక్కుతుంది. అందులోనూ వరుసగా ఐదోసారి సాయం అందించేందుకు చర్యలు చేపట్టారు. మొత్తం మీద ఈ ఐదేళ్లకు గాను ఒక్కో డ్రైవర్‌కు రూ.50 వేల ఆర్థికసాయం అందించినట్లవుతోంది. ఈ నెల 31న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు.

అర్హులందరికీ ఆర్థికసాయం

వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచే సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వాలు నాలుగేళ్ల తర్వాత పథకాలు అమలు చేయడం.. అనేక నిబంధనలు పెట్టి లబ్ధిదారుల సంఖ్యను కుదించడం పరిపాటిగా జరిగేది. కానీ ఈ ప్రభుత్వంలో సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి ప్రతి పథకాన్నీ అమలు చేస్తోంది. అందులో భాగంగా ఈ నెలాఖరులో 'వైఎస్సార్ వాహన మిత్ర' సాయం ఐదో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఏడాది లబ్ధిదారుల సంఖ్య మరింతగా పెరిగింది. 2022-23 సంవత్సరంలో 8,093 మంది డ్రైవర్లకు రూ.8.09 కోట్లు మంజూరైంది. ఈ ఏడాది ఈ నెల 22 నాటికి జిల్లా వ్యాప్తంగా 9,360 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని రవాణా శాఖ అధికారులు తెలిపారు.

డ్రైవర్లను గుర్తించింది జగనొక్కరే



ఉపాధి అవకాశాలు లేక పోవడంతో చాలామంది ఆటోలు, మ్యాక్సీ క్యాబ్‌లు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల మహిళలు కూడా ఈ రంగం వైపు వస్తున్నారు. చరిత్రలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది.

– అస్మద్‌బీ, ఆటో డ్రైవర్, నారాయణపురం, అనంతపురం రూరల్ మండలం

పేదల జీవితాల్లో వెలుగులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. ఇప్పటి వరకు నాలుగు విడతలూ వైఎస్సార్ వాహన మిత్ర ఆర్థికసాయం అందుకున్నాను. ఈ మొత్తం మా కుటుంబానికి ఎంతో ఉపయోగపడింది. ముఖ్యమంత్రికి ఆటో డ్రైవర్ల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– అమీదాబాను, ఆటో డ్రైవర్, రాజీవ్‌కాలనీ, అనంతపురం

అర్హులందరికీ సాయం



వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఐదో విడత అమలు చేస్తున్నారు. ఈ నెల 31న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా ఆటో/మ్యాక్సీక్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. దేశంలో ఎక్కడా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఇలాంటి పథకం అమలు కాలేదు. కానీ మన రాష్ట్రంలో ఆటో, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలవాలనే ఉద్దేశంతోనే ఈ పథకం అమలు చేస్తున్నారు.

– వీర్రాజు, ఉప రవాణా కమిషనర్, అనంతపురం

నాగపట్నం, మంత్రాలయానికి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు

గుంతకల్లు: నాగపట్నం, మంత్రాలయం క్షేత్రాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపనుంది. నాగపట్నం వెళ్లే భక్తుల కోసం గుంతకల్లు జంక్షన్ మీదుగా ఈ నెల 27, 29 తేదీల్లో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపనున్నారు. బాంద్రా – వేలాంకణి (09047) ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు బాంద్రా జంక్షన్‌లో 27వ తేదీ ఉదయం 10.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 8.35 గంటలకు వేలాంకణి జంక్షన్‌కు చేరుతుంది. ఈ రైలు పుణే, డోండ్, షోలాపూర్, వాడీ, రాయచూర్, మంత్రాలయం, గుంతకల్లు, కడప, రేణిగుంట, కాట్పాడి, వేలూరు, తిరువూరు, నాగపట్నం మీదుగా వేలాంకణి జంక్షన్‌కు చేరుతుంది. ఇక వేలాంకణి – వడోదర మధ్య ప్రత్యేక రైలు (09048) వేలాంకణి జంక్షన్ నుంచి 29వ తేదీ సాయంత్రం 4.50 గంటలకు బయలుదేరి మరుసటి రోజు రాత్రి 7.30 గంటలకు వడోదర జంక్షన్ చేరుతుంది. ఈ రైలు నాగపట్నం, తిరువూరు, వేల్పురం, వేలూరు, కాట్పాడి, రేణిగుంట, కడప, గుంతకల్లు, మంత్రాలయం, రాయచూర్, వాడీ, షోలాపూర్, డోండ్, పుణే, లోనవాల, సూరత్ మీదుగా వడోదర జంక్షన్‌కు చేరుతుంది.

మంత్రాలయం బ్రహ్మోత్సవాలకు...

మంత్రాలయం రాఘవేంద్రస్వామి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో మంత్రాలయం –మచిలీపట్నం మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపనున్నారు. మంత్రాలయం – మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు (07067) ప్రతి శని, మంగళ, గురువారాల్లో మంత్రాలయం జంక్షన్ నుంచి రాత్రి 8.00 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.00 గంటలకు మచిలీపట్నం చేరుతుంది. మచిలీపట్నం – మంత్రాలయం మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు (07068) ప్రతి ఆది, బుధ, శుక్రవారల్లో మచిలీపట్నం జంక్షన్ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.05 గంటలకు మంత్రాలయం చేరుతుంది. ఈ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈ నెల 31 నుంచి అక్టోబర్ 1 వరకు ఆయా రోజుల్లో మాత్రమే నడపనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ రైళ్లు గుడివాడ, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, దొనకొండ, మార్కాపురం రోడ్డు, కంభం, గిద్దలూరు, డోన్, కర్నూలు, గద్వాల్, రాయచూర్ మీదుగా మంత్రాలయానికి రాకపోకలు సాగిస్తాయన్నారు.

పరిశ్రమలతోనే సమగ్రాభివృద్ధి

- కలెక్టర్ గౌతమి



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం అర్బన్: పరిశ్రమల ద్వారానే జిల్లా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ గౌతమి అన్నారు. పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాప్తాడు, 74 ఉడేగోళం ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) పార్కుల్లో యూనిట్ల గ్రౌండింగ్ జరగాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పీఎంఈజీపీ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పథకం కింద 246 యూనిట్లకు గాను 103 గ్రౌండింగ్ అయ్యాయని, 118 యూనిట్లు మంజూరు దశలో ఉన్నాయన్నారు. లక్ష్యాలను అధిగమించేందుకు అర్హులైన పారిశ్రామికవేత్తలకు రుణాలు మంజూరు చేయాలని చెప్పారు.

పార్కుల్లో ప్లాట్లు రద్దు చేయండి

ఎంఎస్ఎంఈ పార్కుల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయని లబ్ధిదారుల ప్లాట్లను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రాయదుర్గం నియోజకవర్గం 74 ఉడేగోళం వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 20 ఎకరాల్లో ఏర్పాటు చేసిన టెక్స్‌టైల్ పార్కులో 40 ప్లాట్లు కేటాయించామన్నారు. ఇందులో పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాప్తాడు ఎంఎస్ఎంఈ పార్కులోనూ అర్హులైన లబ్ధిదారులకు ప్లాట్లు కేటాయించారని, అయితే యూనిట్ల గ్రౌండింగ్ తక్కువగా ఉందన్నారు. ప్లాట్లు తీసుకున్న లబ్ధిదారులతో మాట్లాడి యూనిట్లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాపాడు పార్కులో స్థాపించే యూనిట్ల ప్రగతి నివేదికను ప్రతి నెలా సమర్పించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్(జడ్ఎం) వరప్రసాద్‌ను ఆదేశించారు. స్టాండ్ అప్ ఇండియా కింద ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అవగాహన కల్పించి లబ్ధి చేకూర్చాలని చెప్పారు.

యూనిట్లకు సబ్సిడీ మంజూరు

జిల్లాలో 2020–23 ఇండస్ట్రియల్ పాలసీలో ఏడు యూనిట్లకు రూ.58.45 లక్షలు, జగనన్న బడుగు వికాసం కింద నాలుగు యూనిట్లకు రూ.1.36 కోట్ల సబ్సిడీ మంజూరుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. సింగిల్‌విండో పోర్టల్‌లో రెండు నెలల్లో వచ్చిన 32 ఖాస్తులను గడువులోగా ఆమోదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్టాండప్ ఇండియాలో పరిశ్రమ లేదా సర్వీసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రతి బ్యాంక్ ఇద్దరికీ రుణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎల్‌డీఎంను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజారావు, ఏపీఐఐసీ జడ్ఎం వరప్రసాద్, ఉప రవాణా శాఖ అధికారి వీర్రాజు, ప్యాప్సీ అధ్యక్షుడు శేషాంజనేయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దండి



రికార్డును పరిశీలిస్తున్న కమిషనర్ పోలా భాస్కర్

గుంతకల్లుటౌన్: అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ అధ్యాపకులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం గుంతకల్లులోని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆయన సందర్శించారు. అనంతరం అధ్యాపకులతో సమావేశమయ్యారు. ఉన్నత విద్యాశాఖ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు పరిశోధనల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని అధ్యాపకులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్‌జేడీ నాగలింగారెడ్డి, ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మయ్య, ఉరవకొండ, ఆలూరు ప్రిన్సిపాళ్లు రామకృష్ణ, జ్ఞానేశ్వర్, పాల్గొన్నారు.

విత్తనంపై రూ.65 కోట్ల సబ్సిడీ

- వేరుశనగ సబ్సిడీనే రూ.63 కోట్లు • మిగతా విత్తనాలపై రూ.3 కోట్ల మేర రాయితీ • ఆర్‌బీకే వేదికగా రైతుల ముంగిటకే విత్తనం

అనంతపురం అగ్రికల్చర్: ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఖరీఫ్ -2023లో వేరుశనగ, కంది, కొర్ర, రాగి, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.65 కోట్ల మేర సబ్సిడీ ఇచ్చింది. దాదాపు రెండు లక్షల మంది రైతులకు సబ్సిడీ వర్తించింది. ఇందులో ఒక్క విత్తన వేరుశనగకే రూ.63 కోట్ల సబ్సిడీ ఇచ్చారు. మిగతా విత్తనాలకు రూ.3 కోట్ల వరకు రాయితీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ, ఏపీ సీడ్స్ సమన్వయంతో 40 శాతం రాయితీతో వేరుశనగ, 50 శాతం రాయితీతో రాగులు, కొర్రలు, పచ్చిరొట్ట విత్తనాలు, 30 శాతం రాయితీతో కందులు, పెసలు పంపిణీ చేశారు. ఇందులో అనంతపురం జిల్లా పరిధిలో రూ.28 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా రైతులకు రూ.35 కోట్ల మేర రాయితీ ఇచ్చారు. రెండు జిల్లాల పరిధిలో కే-6తో పాటు కదిరి లేపాక్షి (కేఎల్–1812) రకం రూ.156 కోట్లు విలువ చేసే 1.68 లక్షల క్వింటాళ్లు పంపిణీ చేశారు. అందులో రైతులు తమ వాటా కింద రూ.93 కోట్లు చెల్లించగా... ప్రభుత్వ సబ్సిడీ కింద రూ.63 కోట్లు భరించింది. గతేడాది (ఖరీఫ్–2022) ఉమ్మడి జిల్లా పరిధిలో వేరుశనగపై రూ.67 కోట్ల సబ్సిడీతో ప్రయోజనం కల్పించారు. త్వరలోనే 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు, అక్టోబర్ రబీ సాగుకు వీలుగా నల్లరేగడి భూములు కలిగిన రైతులకు రాయితీతో విత్తన పప్పుశనగ, నీటి వసతి పంట సాగు కోసం విత్తన వేరుశనగ రాయితీతో ఇవ్వడానికి వ్యవసాయశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

శనగల వ్యాపారి టోకరా

- రైతులకు రూ.10 కోట్లకు పైగా బకాయి
- మకాం మార్చి.. నిర్లక్ష్యంగా సమాధానం

కణేకల్లు: ఆరుగాలం శ్రమించి పండించిన శనగలను విక్రయించిన రైతులకు డబ్బు ఇవ్వకుండా వ్యాపారి టోకరా పెట్టాడు. రైతులకు రూ.10 కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉంది. వీరికి సమాధానం చెప్పలేక మూటాముల్లె సర్దుకుని మకాం మార్చేశాడు. బాధితుల కథనం మేరకు... కణేకల్లు మండలం పెనకలపాడుకు చెందిన ఓ వ్యాపారి 20 ఏళ్లుగా శనగల వ్యాపారం చేస్తున్నాడు. కణేకల్లు మండలం పెనకలపాడు, సొల్లాపురం, ఎన్.హనుమాపురం, మాల్యం, బెళుగుప్ప మండలం బెళుగుప్ప, తగ్గుపర్తి తదితర గ్రామాల్లో రైతుల నుంచి శనగలను అరువుపై కొని వేర్‌హౌస్‌లో నిల్వ చేసి.. అమ్మిన తర్వాత డబ్బు చెల్లించేవాడు. మూడు నాలుగు నెలలైనా సరే ఇబ్బంది లేకుండా ఇచ్చేవాడు. అలా నమ్మకం



పెంచుకున్న వ్యాపారి గత రబీ సీజన్‌లో రైతుల నుంచి శనగలు కొన్నాడు. వాటిని వివిధ ప్రాంతాల్లోని వేర్‌హౌస్ గోదాముల్లో నిల్వ చేశాడు. ధరలు బాగున్నపుడు కర్ణాటక, మహారాష్ట్రలకు తరలించి సొమ్ము చేసుకొన్నాడు. అయితే ఈసారి డబ్బు చెల్లించకుండా రైతులకు వాయిదా వేస్తూ వచ్చాడు. గత ఆదివారం తగ్గుపర్తి శివారులోని వేర్‌హౌస్ నుంచి ఆరు లోడ్ల సరుకును తీసుకెళ్లి అమ్మేసుకొన్నాడు. డబ్బు ఇవ్వాలంటూ రైతుల నుంచి ఒత్తిళ్లు పెరగడంతో నాలుగు రోజుల క్రితం లగేజీ సర్దుకుని లారీలో రాత్రికిరాత్రి మకాం మార్చేశాడు. విషయం తెలుసుకున్న రైతులు వ్యాపారికి ఫోన్ చేస్తే 'నా పరిస్థితి దారుణంగా ఉంది. మీకు రెండు మూడు రోజుల్లో ఐపీ (ఇన్‌సాల్వెన్సీ పిటీషన్) నోటీసులొస్తాయి తీసుకోండి' అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. 80 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరికి వ్యాపారి నుంచి రూ.10 కోట్లకు పైబడి రావాల్సి ఉంది.

క్లుప్తంగా

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం



ఉద్యోగులకు సూచనలిస్తున్న జెడ్పీ సీఈఓ, జేసీ కేతన్‌గార్గ్

అనంతపురం సిటీ: జిల్లా పరిషత్‌లో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ మార్క్ పాలన అప్పుడే మొదలైంది. ఇన్‌చార్జ్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ)గా కేతన్‌గార్గ్ అదనపు బాధ్యతలు చేపట్టిన మూడ్రోజులకే ఉమ్మడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు. తన ఆధ్వర్యంలో శనివారం తొలి సమావేశం నిర్వహించనుండటంతో కేతన్‌గార్గ్ శుక్రవారం అంతా కార్యాలయంలోనే ఉండి ఏర్పాట్లు చేయించారు. ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, జెడ్పీటీసీ, కోఆప్షన్ సభ్యులు, ఎంపీపీలకు వేర్వేరుగా సీట్ల వరుసలు కేటాయించి, స్టిక్కర్లు అతికించేలా చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత జెడ్పీ ఉద్యోగులతో మాక్ సమావేశం నిర్వహించారు. ఒక్కో పనిని ఒక్కొక్కరికి అప్పగించారు. జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులందరూ హాజరవుతారని, ప్రోటోకాల్ కచ్చితంగా పాటించాలని ఉద్యోగులను ఆదేశించారు. ట్రైనీ కలెక్టర్ కుషాల్ జైన్, డిప్యూటీ సీఈఓ లలితా బాయి హాజరయ్యారు.

పేద విద్యార్థులకు వరం

- ఎన్‌ఎంఎంఎస్‌తో ప్రతిభ గల విద్యార్థులకు అండ
- ఏడాదికి రూ.12 వేల స్కాలర్‌షిప్
- 9 నుంచి 12వ తరగతి వరకు నాలుగేళ్ల పాటు ఆర్థిక సాయం
- 2023–24 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల



రాప్తాడు రూరల్: ఆర్థికంగా వెనుకబడి, ప్రతిభ ఉన్న విద్యార్థులను ఆదుకొనేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్‌ఎంఎంఎస్) పథకాన్ని అమలు చేస్తోంది. 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివే పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఏటా ఉపకారవేతనాన్ని అందిస్తోంది. పరీక్ష నిర్వహించి అందులో ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేస్తారు.

నెలకు రూ. వెయ్యి..

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి రూ.12 వేలు స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. 9వ తరగతి నుంచి ఇంటర్ పూర్తయ్యే వరకు అంటే నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ అందుతుంది. దీని వల్ల ఒక్కో విద్యార్థికి రూ. 48 వేలు లబ్ధి జరగనుంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆరేళ్లలో 1754 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. విభజన అనంతరం అనంతపురం జిల్లాలో 2022–23 సంవత్సరంలో 179 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. 2023–24 సంవత్సరానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్ష రాసేందుకు అర్హులు. సెప్టెంబరు 15లోపు విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. సెప్టెంబరు 16లోగా ఫీజు చెల్లించాలి. దరఖాస్తు ఫారాలను సంబంధిత ప్రధానోపాధ్యాయులకు అందజేయాలి.

ఇవీ అర్హతలు..

- ఏడో తరగతిలో కనీసం 55 శాతం మార్కులు పొందిన విద్యార్థులు పరీక్ష రాయడానికి అర్హులు. తుది ఎంపిక సమయం నాటికి ఎనిమిదో తరగతిలో 55 శాతం మార్కులు పొంది ఉండాలి.
- ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలు, హాస్టల్ వసతి లేని మోడల్ స్కూళ్లలో రెగ్యులర్ విధానంలో చదవుతుండాలి. కుటుంబ వార్షిక ఆదాయం రూ.3.50 లక్షలకు మించకూడదు.
- జనరల్, బీసీ విద్యార్థులు పరీక్ష ఫీజు రూ.100, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.50 చెల్లించాల్సి ఉంటుంది.

ఎంపిక విధానం ఇలా...

రాత పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. రాష్ట్రస్థాయిలో రెండు పేపర్ల రాత పరీక్షలు నిర్వహిస్తారు. మెంటల్ ఎబిలిటీ టెస్ట్ (మ్యాట్) పేపర్‌లో వెర్బల్, నాన్ వెర్బల్ రీజనింగ్, క్రిటికల్ థింకింగ్ నుంచి 90 ప్రశ్నలు–90 మార్కులకు ఉంటాయి. స్కాలాస్టిక్ అప్టిట్యూడ్ టెస్ట్ (శాట్) పేపర్‌లోనూ 90 ప్రశ్నలు – 90 మార్కులకు ఉంటాయి. 7, 8 తరగతుల స్థాయిలో బోధించిన సైన్స్, సోషల్, మ్యాథ్స్ సబ్జెక్టుల నుంచి ప్రశ్నలు అడుగుతారు. ఒక్కో పేపరుకు 90 నిమిషాల సమయాన్ని కేటాయిస్తారు.

కనీస అర్హత మార్కులు..

రెండు పరీక్ష (మ్యాట్, శాట్)ల్లో సగటున జనరల్ అభ్యర్థులకు 40 శాతం (36) మార్కులు, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు 32 శాతం (29)మార్కులను కనీస అర్హత మార్కులుగా నిర్ణయించారు. జిల్లాను యూనిట్‌గా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు కేటగిరీల వారీగా ఎస్సీ/ఎస్టీ/బీసీ/దివ్యాంగులకు రిజర్వేషన్ ప్రకారం అర్హత పొందిన విద్యార్థుల మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు.

సంవత్సరం	పరీక్ష రాసిన వారు	ఎంపికైన వారు
2016-17	3924	338
2017-18	4433	335
2018-19	6572	340
2019-20	5880	356
2020-21	3338	354
2021-22	4998	351
2022-23	2596	179

హెచ్‌ఎంలు చొరవ చూపాలి



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే ప్రతిభ గల పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ ఎన్‌ఎంఎంఎస్ పథకాన్ని తీసుకొచ్చింది. ఒక్కసారి ఎంపికైతే నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ. 12 వేలు చొప్పున స్కాలర్‌షిప్ మంజూరవుతుంది. చాలామంది విద్యార్థులకు ఈ పథకంపై అవగాహన లేదు. ప్రధానోపాధ్యాయులు చొరవ చూపి ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల్లో వీలైనంతమంది దరఖాస్తు చేసుకునేలా చూడాలి.

– గోవిందనాయక్, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్

ప్రొఫెసర్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్

అనంతపురం: కేంద్ర రోడ్డు రవాణా మంత్రి శాఖ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ అనంతపురంలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో నిర్వహిస్తున్న బ్రిడ్జి అండ్ టన్నెల్స్ ప్రాజెక్టులో పనిచేయడానికి ఒక చైర్ ప్రొఫెసర్ పోస్టును భర్తీ చేస్తున్నారు. ఇందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. స్ట్రక్చరల్ ఇంజినీరింగ్ స్పెషలైజేషన్‌లో నిపుణులై, సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసి ఉండాలి. చైర్ ప్రొఫెసర్‌గా రెండు సంవత్సరాలు విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. పనితీరు సమర్థవంతంగా ఉంటే గరిష్టంగా 5 సంవత్సరాల వరకు గడువును పొడిగిస్తారు. ఆగస్టు 1, 2022 నాటికి 62 సంవత్సరాల వయస్సు మించి ఉండకూడదు. రెసిడెన్షియల్ ప్రొఫెసర్‌గా ఉండాలి. బ్రిడ్జి అండ్ టన్నెల్స్ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్, జియో ఎలక్ట్రికల్ సిస్టమ్ కోర్సులను చైర్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. బ్రిడ్జి అండ్ టన్నెల్స్ విభాగంలో ఎంటెక్ కోర్సు నిర్వహించాల్సి ఉంటుంది.

అమ్మను తిట్టాడని హత్య

- జువైనల్ హోంకు మైనర్

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: తాగిన మైకంలో తల్లిని తిట్టాడన్న కోపంతో రగిలిపోయిన బాలుడు చేతికందిన బీరు బాటిల్ పగులగొట్టి పొడవడంతో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వన్ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన హత్యకు సంబంధించిన వివరాలను సీఐ రెడ్డెప్ప శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు కాలనీకి చెందిన వడ్డే గంగాధర్ ఈ నెల 19న తాగిన మైకంలో బోయగేరి ప్రాంతానికి వచ్చాడు. ఈ నేపథ్యంలోనే ఇంటి ముందు కూర్చుని ఉన్న రవి అనే బాలుడితో పాటు తన తల్లిని కూడా తిట్టాడు. దీంతో కోపోద్రిక్తుడైన బాలుడు చెత్త కుప్పలో లభించిన బీరు బాటిల్ తీసుకుని గంగాధర్ తలపై మోదడంతో పాటు గాజు ముక్కతో గొంతుపై పడిచాడు. స్థానికులు గుర్తించి అతన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న గంగాధర్ చనిపోయాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ కేసును సవాల్‌గా తీసుకున్న పోలీసులు ఎట్టకేలకు బోయగేరికి చెందిన బాలుడిని అదుపులోకి తీసుకొని ఆరా తీయగా జరిగిన విషయాన్ని బాలుడు ఒప్పుకున్నాడు. దీంతో బాలుడిని జువైనల్ హోంకు తరలించామన్నారు.

డబ్బు కట్టిన వెంటనే చాఫ్ కట్టర్స్

- 40 శాతం రాయితీ వర్తింపు



పంపిణీకి సిద్ధంగా ఉన్న గడ్డి కత్తిరించే యంత్రాలు

అనంతపురం అగ్రికల్చర్: రైతులు తమ వాటా కింద డబ్బు కట్టిన వెంటనే చాఫ్‌కట్టర్స్ (గడ్డి కత్తిరించే యంత్రాలు) పంపిణీ చేస్తామని పశుసంవర్ధకశాఖ జేడీ వై.సుబ్రహ్మణ్యం, ఏడీ నాగార్జునరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాడి రైతులకు 40 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. తమ వాటా కింద ఆర్‌బీకేల్లో డబ్బు చెల్లించి దరఖాస్తు చేసుకున్న రైతులకు వారి గ్రామాలకే సరఫరా చేస్తామని తెలిపారు. రెండు హెచ్‌పీ సామర్థ్యం, మూడు బ్లేడులు కలిగిన ఒక్కో చాఫ్‌కట్టర్ పూర్తి విలువ రూ.33,970 కాగా అందులో 40 శాతం రాయితీ రూ.13,588 పోనూ రైతులు తమ వాటా కింద రూ.20,382 ప్రకారం చెల్లించాలన్నారు. ప్రస్తుతం 100 చాఫ్‌కట్టర్స్ పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

సమ్మెలోకి సత్యసాయి తాగునీటి పథకం కార్మికులు

కూడేరు: మండల పరిధిలోని పీఏబీఆర్ వద్ద ఉన్న సత్యసాయి తాగునీటి ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం సమ్మెబాట పట్టారు. న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించలేదని ప్రాజెక్ట్ ముందు నిరసనకు దిగారు. కార్మిక సంఘ నేతలు త్రిలోకనాథ్, తిప్పయ్య, గోవింద్, సుంకన్న, శ్రీనివాసులు, రామచంద్ర మాట్లాడారు. 5 నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 18 నెలల ఈఎస్‌ఐ , 8 నెలల పీఎఫ్ చెల్లించాలని, రెండేళ్ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించేంత వరకు ప్రాజెక్ట్ పరిధిలో పని చేసే కార్మికులెవరూ విధుల్లోకి చేరమన్నారు.

పెత్తందారీ వ్యవస్థకు కేరాఫ్ జేసీ ఫ్యామిలీ

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



ప్రజా సంక్షేమ యాత్రలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి: 'పెత్తందారీ వ్యవస్థకు కేరాఫ్ అడ్రెస్ జేసీ ఫ్యామిలీనే. గత పాలనలో వారి అరాచకాలను భరించిన తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు ఇది సుపరిచితమైన విషయం' అని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన యాడికి మండలంలో చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్రలో భాగంగా వేములపాడు గ్రామంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో జేసీ సోదరులు సాగించిన ఫ్యాక్షన్, వర్గకక్షల కారణంగానే రాజకీయంగా ఎదిగారన్నారు. ప్రజలు తాడిపత్రి ఎమ్మెల్యేగా తనను గెలిపించినా ఏనాడూ తాను రాజుగా ఊహించుకోలేదన్నారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజల కష్టనష్టాలు తెలుసన్నారు. అందుకే తాను ప్రజా సేవకుడిగానే భావిస్తున్నానన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి తన కుమారుడిని రాజకీయ వారుసుడిగా తయారు చేసేందుకు సిద్ధం చేస్తున్నారన్నారు. ఎక్కడో పార్టీలు, పబ్బుల్లో తిరిగే కుమారుడిని నాయకుడిగా చేసేందుకు జేసీ ప్రభాకర్‌రెడ్డి శ్రమిస్తున్నాడన్నారు. గ్రామాల్లో ఏనాడైనా అస్మిత్‌రెడ్డి పర్యటించాడా అని ప్రశ్నించారు. తండ్రి చాటు బిడ్డలా బతికే నాయకుడు కావాలా, లేక మీతో మమేకమై మీ సమస్యలను పరిష్కరించే నాయకుడు కావాలా ? అన్నది ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. ప్రభాకర్ రెడ్డి 74, వారి కౌన్సిలర్ల మీద రెండు డజన్ల కేసులు పెట్టించారని యువగళంలో లోకేష్ ఆరోపించారన్నారు. నిజంగా అన్ని కేసులు మీపై ఉన్నట్లు నిరూపిస్తే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా తప్పుకుంటానని సీఎం జగన్‌కు చెబుతానని, ఒకవేళ మీరు చెప్పిన విషయాలు తప్పని తేలితే గద్వాలకు మూటా ముల్లె సర్దుకుని పోతారా అని సవాల్ విసిరారు. మున్సిపాలిటీని తన గుప్పిట్లో పెట్టుకుని, తాడిపత్రి మున్సిపల్ పరిధిలో జరిగే ప్రతి అభివృద్ధి పనిని అడ్డుకుంటూ ప్రజలకు ద్రోహం చేస్తున్నారన్నారు. మరోసారి యాడికి పర్యటనకు వచ్చినపుడు గద్వాల అంతరాష్ట్ర దొంగలైన జేసీ సోదరులను గురించి చెబుతానన్నారు.

హెచ్చెల్సీలో ఒకరి మృతి

- మరొకరి గల్లంతు
- వేర్వేరు ప్రాంతాల్లో ఘటనలు



నవాజ్ (ఫైల్)



మల్లికార్జున (ఫైల్)

బొమ్మనహాళ్: హెచ్చెల్సీలో గల్లంతై ఒకరు మృతి చెందగా.. గల్లంతైన మరొకరి కోసం పోలీసులు, బంధువులు గాలింపు చర్యలు చేపట్టారు. వేర్వేరు ప్రాంతాల్లో ఈ ఘటనలు చోటు చేసుకున్నాయి. బళ్లారిలోని హెచ్చెల్సీ కాలువలో సరదాగా ఈత కోసం వెళ్లిన ఓ బాలుడు గురువారం గల్లంతయ్యాడు. శుక్రవారం బొమ్మనహాళ్ మండలం ఉంతకల్లు వద్ద శవమై తేలాడు. బళ్లారి రూరల్ ఏఎస్‌ఐ హనుమంతప్ప వివరాల మేరకు.. బళ్లారి పట్టణంలోని మిల్లర్ పేటకు చెందిన సాజిదాబాను, దాదాపీర్ దంపతులకు నవాజ్ (16) అనే కుమారుడు ఉన్నాడు. పట్టణంలోని గుగ్గిరెట్టిలో నివాసం ఉంటున్న తన స్నేహితుడు ఫరూక్‌తో కలిసి గుగ్గిరెట్టి సమీపంలోని హెచ్చెల్సీ కాలువలో ఈతకోసం వెళ్లారు. ఈత కోడుతున్న నవాజ్ ప్రమాదవశాత్తూ గల్లంతు కావడంతో ఫరూక్ వెంటనే బళ్లారి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం మండలంలోని ఉంతకల్లు శివారులోని హెచ్చెల్సీ కాలువలో శవమై తేలాడు. బళ్లారి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని తండ్రి దాదాపీరాకు గత కొంతకాలంగా పక్షవాతం వచ్చి ఇంట్లోనే ఉంటున్నాడని, మృతుడు నవాజ్ టైల్స్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడన్నారు. ఉన్న ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడటంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

రాయంపల్లి దగ్గర...

ఉరవకొండ: మండల పరిధిలోని రాయంపల్లి గ్రామం వద్ద ఉన్న హెచ్చెల్సీ కాలువలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన మల్లికార్జున (37) అనే రైతు ప్రమాదవశాత్తూ కాలు జారి గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యుల వివరాలమేరకు... హెచ్చెల్సీ కింద మల్లికార్జున 2 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని సాగుచేస్తున్నాడు. తన పొలానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి వైరు తీసుకెళుతుండగా కాలు జారి కాలువలో పడ్డాడు. హెచ్చెల్సీలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో గల్లంతయ్యాడు. దీన్ని గుర్తించిన తోటి రైతులు, కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వగానే గాలింపు చర్యలు చేపట్టారు. మల్లికార్జునకు భార్యతో పాటు నలుగురు పిల్లలు ఉన్నారు.

చేతివృత్తుల వారికి 'విశ్వకర్మ పథకం'

- సద్వినియోగం చేసుకోవాలన్న కలెక్టర్ గౌతమి



అనంతపురం అర్బన్: ''సంప్రదాయ హస్త కళా నైపుణ్యాల పెంపునకు, చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకాన్ని జిల్లాలో చేతవృత్తుల వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలి.'' అని కలెక్టర్ ఎమ్.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం జిల్లా అమలు కమిటీ సమావేశాన్ని కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, పరిశ్రమల అధికారి నాగరాజరావు, నగరపాలక డిప్యూటీ కమిసనర్ సావిత్రి, అసిస్టెంట్ ఎల్‌డీఎం శ్వేత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పథకం అమలుకు కమిటీ

జిల్లాలో పథకం అమలుకు కమిటీని నియమించారు. కలెక్టర్ చైర్‌పర్సన్‌గా ఉంటారు. జీఎం డీఐసీ మెంబర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. డీఆర్‌డీఏ పీడీ, డీపీఓ, నగర పాలక కమిషనర్, ఎల్‌డీఎం, నైపుణ్యాభిసంస్థ అధికారులు సభ్యులుగా ఉంటారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల అధికారులు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు.

పథకం ద్వారా లబ్ధి ఇలా...

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద తొలి ఏడాది 18 సంప్రదాయ చేతివృత్తుల వారికి ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ గౌతమి తెలిపారు. శిక్షణ పొందేందుకు దరఖాస్తున్న చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో శిక్షణ ఇస్తారు. శిక్షణ తరువాత పరికరాల కొనుగోలుకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందిస్తారు. హస్త కళాకారులు ఈ పథకం కింద సబ్సిడీ వడ్డీరేటుతో మొదటి దఫా రూ.లక్ష రుణం తీసుకోవచ్చు. రెండవ దఫా రూ.2 లక్షలు వరకు రుణం ఇస్తారు. పథకం కింద రుణం తీసుకున్నవారికి వడ్డీ రేటు 5 శాతంగానే ఉంటుంది. పథకం కింద అర్హులైన అభ్యర్థులను గుర్తించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్, అనంతపురం నగర పాలక సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

క్లుప్తంగా

అర్బన్ లింక్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

• జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



సప్తగిరి సర్కిల్‌లో భూ సేకరణ పనులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం క్రైం: నగరంలోని అర్బన్ లింక్ రోడ్డు భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో అర్బన్ లింక్ రోడ్డు భూసేకరణ పనులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ భూ సేకరణలో భాగంగా భవనాలు, కొలతల పనులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భవన యజమానులకు పరిహారం సక్రమంగా అందించేలా చూడాలన్నారు. అనంతరం తొలగింపు స్థానంలో ఏవేవి ఉన్నాయో, ఎక్కడ వరకు భవనాలు తొలగించనున్నారో వాటిని ఆయన పరిశీలించారు. ఆర్డీఓ మధుసూదన్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, తహసీల్దార్ శ్రీధర్‌మూర్తి, నేషనల్ హైవే ఈఈ, తదితరులు పాల్గొన్నారు.

మారుతీ గోవింద ప్రసాద్‌కు డాక్టరేట్



అనంతపురం: రాయలసీమ వర్సిటీలోని కంప్యూటర్ సైన్సెస్ విభాగంలో పరిశోధన చేసిన బి. మారుతీ గోవింద ప్రసాద్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ పీవీఎస్ శ్రీనివాస్ పర్యవేక్షణలో 'హ్యూరిస్టిక్ అప్రోచ్ ఫర్ ఎస్టిమేషన్ ఆఫ్ ఎఫర్ట్, డ్యూరేషన్, అండ్ కాస్ట్ ఇన్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అంశంపై అనంతపురం నగరానికి చెందిన మారుతీ గోవింద ప్రసాద్‌కు చెందిన పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురితమయ్యాయి.

అభివృద్ధి పనులు వేగవంతం చేయండి



పనులను పరిశీలిస్తున్న మేయర్

అనంతపురం క్రైం: అభివృద్ధి పనులు వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని మేయర్ వసీం ఇంజినీర్లను ఆదేశించారు. శుక్రవారం నగరంలోని 39,41 డివిజన్ల పరిధిలో రూ.20.30 లక్షల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు, కాలువ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. నిర్దేశిత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం మేయర్ మీడియాతో మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో నగరం రూపురేఖలు మార్చేశామన్నారు. రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిపారు. దీంతో పాటుగా సీఎం ప్రత్యేక నిధులు రూ.25 కోట్లు, జీజీఎంపీ నిధులు రూ14.58 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. మరో ఐదారు నెలల్లో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేటర్ కమల్‌భూషణ్, నాయకులు చింతకుంట మధు, రాధాకృష్ణ, ఖాజా, సురేష్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యుడికి ఆర్థిక సాయం

అనంతపురం క్రైం: అభాగ్యులకు ఎస్ఆర్ఎం బిల్డర్స్ అండగా నిలిచారు. నగరంలోని కోవూర్ నగర్‌కు చెందిన జిలాన్ బాషా పక్షపాతం, కిడ్నీ సమస్యతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. బాధితుడికి ఇద్దరు బిడ్డలు అక్షిఫా, హాజీవలి ఉన్నారు. వీరి చదువు కోసం ఎస్ఆర్ఎం బిల్డర్స్ రూ.15వేలు ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు శుక్రవారం అందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అనిల్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనం కనిపించలేదని ఫిర్యాదు



సీసీ ఫుటేజీలో రికార్డు అయిన దృశ్యం

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని తపోవనంలో పార్కింగ్ చేసిన తుఫాను వాహనం కనిపించలేదని బాధితుడు రాజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు.. స్థానిక తపోవనం సర్వీసు రోడ్డుపై మెకానిక్ షెడ్డు నడుపుతున్న రాజుకు తుఫాను వాహనం ఉంది. మెకానిక్‌తో పాటు రాజు అనే వ్యక్తి ట్రావెల్స్ నడుపుతున్నారు. తుఫాను వాహనం అద్దెకు నడిపేవాడు. ఈనెల 23న రాత్రి 9 గంటలకు షెడ్డు ముందు (ప్రధాన రహదారి పక్కన) వాహనాన్ని డ్రైవర్ పార్కింగ్ చేశాడు. ఉదయం నిద్రలేచి చూడగా వాహనం కనిపించలేదు. దీంతో బాధితుడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. జాతీయ రహదారిపై ఉన్న మరూరు టోల్ గేట్‌లో పరిశీలించారు. టోల్ గేట్ మీదుగా వాహనాన్ని బెంగళూరు వైపు తీసుకెళ్తున్న దృశ్యం కనిపించింది. వాహనం కియా పోలీసు స్టేషన్ దాటేంతవరకూ కనిపించింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వరమహాలక్ష్మీ నమోస్తుతే!

• నగరంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం
• కిటకిటలాడిన అమ్మవారి ఆలయాలు



విశేష పూజలందుకున్న నిముషాంబాదేవి



రాప్తాడులో వరలక్ష్మీదేవికి పూజలు చేస్తున్న మహిళలు



శివకోటిలో పూజలందుకున్న లలితా కామేశ్వరి

అనంతపురం కల్చరల్ : ఆలయాల్లోనేకాక ప్రతి ఇంటా శ్రావణమాసం రెండో శుక్రవారంపురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఇళ్లలో మంగళతోరణాలు కట్టి శ్రావణ లక్ష్మీని సాదరంగా ఆహ్వానించారు. కొత్తూరు అమ్మవారి శాలలో పెద్ద ఎత్తున మహిళలు వరలక్ష్మీ వ్రతం పూజల్లో పాల్గొన్నారు. స్థానిక రామనగర్‌లోని పెద్దమ్మతల్లి ఆలయంలో శ్రావణ శుక్రవారం పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం భజనలు నిర్వహించారు. పాతూరు చెరువుకట్టపై వెలసిన నిముషాంబాదేవి గాజుల అలంకరణలో దర్శనమిచ్చారు. ఉమానగర్‌లో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివబాలయోగి ఆశ్రమంలో అనంతేశ్వరి, హెచ్చెల్సీ కాలనీలోని చాముండేశ్వరి, హౌసింగ్ బోర్డులోని వేదమాత గాయత్రీదేవి ఆలయం, మొదటిరోడ్డులోని చౌడేశ్వరిదేవి , శివకోటిలోని లలితా శివకామేశ్వరికి శ్రావణశుక్రవార పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

రాప్తాడు: మండలంలో ప్రజలు శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలు గ్రామాల్లో మహిళలు వరలక్ష్మీ మాతా విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజలు నిర్వహించారు. రాప్తాడు, చిన్మయనగర్‌లో ఇళ్లలో మహిళలు చాలా మంది వరలక్ష్మీ వ్రతం జరుపుకున్నారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

హంపాపురం సమీపంలో..

హంపాపురం సమీపంలోని అభయాంజనేయ స్వామి సన్నిధిలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయ అర్చకులు ఈశ్వరయ్యస్వామి నిర్వహించారు. 39 అడుగుల అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, మహాలక్ష్మీ పూజతో పాటు ఈశ్వరయ్యస్వామి శ్రావణలక్ష్మీ పూజను నిర్వహించారు. మండలంలో రాప్తాడులో నీలకంఠేశ్వరస్వామి, పండమేటి రాయుడు, చిన్మయనగర్‌లో వెంకటేశ్వరస్వామి, అయ్యవారిపల్లిలో ఎర్రిస్వామి, బుక్కచెర్లలో నల్లలమ్మ, యర్రగుంట, పుల్లలరేవు గ్రామాల్లో చెన్నకేశవస్వామి, మరూరులో చిన్నకదిరయ్య స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆత్మకూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా మహిళలు అందరూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు అలంకరించారు.



వరలక్ష్మీదేవికి పూజలు చేస్తున్న మహిళలు



ఆత్మకూరులో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



సిద్ధరాంపురంలో అలంకరణలో వరలక్ష్మీ అమ్మవారు



ప్రత్యేక అలంకారంలో వాసవీమాత

హౌస్ వైరింగ్, మోటార్ రివైండింగ్‌లో ఉచిత శిక్షణ

అనంతపురం: ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఎలక్ట్రికల్ (హౌస్ వైరింగ్ అండ్ మోటార్ రివైండింగ్) కోర్సులో నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఏఎఫ్ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వైవీ మల్లారెడ్డి తెలిపారు. హౌస్ వైరింగ్, ఎలక్ట్రికల్, మోటార్ రివైండింగ్ శిక్షణతో పాటు ఇంగ్లిష్ నైపుణ్యం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇస్తామన్నారు. కోర్సు వ్యవధి 45 రోజులు ఉంటుందన్నారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు ఉండి, 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుకున్న వారు అర్హులన్నారు. శిక్షణ పూర్తియిన అనంతరం టూల్ కిట్, సర్టిఫికెట్ అందిస్తారు. శిక్షణ అనంతరం ప్రతి ఒక్కరికీ 100 శాతం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు సెల్: 8500074757, 7780752418 నంబర్లలో సంప్రదించాలన్నారు.

1 నుంచి రీసెర్చ్ రివ్యూ

అనంతపురం: జేఎన్‌టీయూ అనంతపురంలో సెప్టెంబర్ 1 నుంచి రీసెర్చ్ రివ్యూ సమావేశాలు జరగనున్నట్లు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఈశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈఈఈ బ్రాంచ్ పరిశోధన విద్యార్థులకు ఎలక్ట్రికల్ విభాగంలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో సెప్టెంబర్ 1,2 తేదీల్లో రివ్యూ సమావేశం ఉంటుందన్నారు. సివిల్, ఈసీఈ, కంప్యూటర్ సైన్సెస్, కెమికల్, బయోటెక్నాలజీ, కెమిస్ట్రీ, ఫార్మసీ, ఫిజిక్స్, మేథమేటిక్స్, మేనేజ్‌మెంట్, ఇంగ్లిష్ విభాగాల్లో సెప్టెంబర్ 2వ తేదీల్లో రీసెర్చ్ రివ్యూ సమావేశం జరుగుతుందన్నారు.

రోడ్డు నిర్మించాలని వినతి

అనంతపురం క్రైం: నగరంలోని మారుతీనగర్ 4వ క్రాస్‌లో రోడ్డు నిర్మించాలని కమిషనర్ భాగ్యలక్ష్మిని వైఎస్సార్ సీపీ సీనియర్ నేత కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి కోరారు. అధ్వాన్న స్థితిలో ఉన్న రోడ్డును గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో మంజూరు చేయించామన్నారు. అందులో అధిక శాతం రోడ్డు పూర్తయ్యిందని, మిగిలిన పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించి విజ్ఞప్తిని ఎస్ఈ నాగమోహన్‌కు పంపారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఆడిట్

అనంతపురం రూరల్: జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో అకౌంటెడ్ జనరల్ (ఏజీ) అధికారులు రెండు రోజులుగా ఆడిట్ నిర్వహిస్తున్నారు. గురువారం జిల్లా సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో స్కాలర్‌షిప్‌లపై, శుక్రవారం తాడిపత్రి డివిజన్ పరిధిలోని పలు వసతి గృహాల్లో ఆడిట్ నిర్వహించారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో మరోవారం రోజులపాటు మెనూ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై ఆడిట్ నిర్వహించనున్నారు.

చంద్రబాబు,లోకేష్‌పై చర్యలు తీసుకోండి



ఇన్‌చార్జ్ ఎస్ఐ గోవిందుకు వినతిపత్రం ఇస్తున్న సోషల్ మీడియా విభాగం నాయకులు



సీఐ శివరాముడికి ఫిర్యాదు చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు



ఆత్మకూరులో ఎస్ఐ జనార్దన్‌కు వినతిపత్రం అందిస్తున్న సోషల్ మీడియా కో కన్వీనర్లు

రాప్తాడురూరల్: శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా ప్రసంగాలు చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం సత్యసాయి జిల్లా కన్వీనర్ షాషు (షాషావలి) అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు.

సీఐకు ఫిర్యాదు

పార్టీ నాయకులు ధనుంజయ యాదవ్, రాప్తాడు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ చంద్రశేఖర్, రూరల్ మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ శ్యాంసుందర్, రామగిరి మండల కన్వీనర్ రమేష్, పేరూరు మోహన్, రూరల్ మండల కోకన్వీనర్లు ఇర్ఫాన్, మనోజ్ తదితరులతో కలిసి సీఐ జి.రామకృష్ణారెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు.

నారాలోకేష్‌వి రెచ్చగొట్టే వ్యాఖ్యలు..

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: యువగళం పాదయాత్రలో కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్న టీడీపీ నేత నారా లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ సీపీ సోషల్ మీడియా ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సీఐ శివరాముడును శుక్రవారం కలిసి వారు ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా అధ్యక్షుడు నరేంద్రనాథ్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనరు గొల్ల శ్రావన్‌రెడ్డి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో గెలవడం కష్టమని భావించిన టీడీపీ నేతలు.. ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురుద్దేశంతో ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ఐటీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముకుందాపురం ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, కోకన్వీనర్ నాని, ప్రతినిధులు సాయి ప్రవల్లిక, జీఎన్ రాజు, జిలాన్, ప్రసాద్, నరేష్, నరసింహ, హరి, రమేష్, అమర్నాథ్ ఉన్నారు.

టీడీపీ నేతలపై ఫిర్యాదు

రాప్తాడు: రెచ్చగొంటే ప్రసంగాలు చేసే టీడీపీ నేతలు చంద్రబాబు నాయుడు, నారాలోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్ బిల్లే అభిలాష్ కోరారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌చార్జ్ ఎస్ఐ గోవింద్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం బిల్లే అభిలాష్ మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఇటీవల, అంతకు ముందు పాదయాత్రలో 2019 నుంచి 2024 వరకు టీడీపీ కార్యకర్తలపై ఎవరికైతే ఎక్కువ కేసులు ఉంటాయో వారికే నామినేటెడ్ పదవులు ఇస్తామని రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు, ప్రసంగాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు చిరుతల నరేష్, సోషల్ మీడియా మండల కోకన్వీనర్ తలారి మారుతి, జేసీఎస్ కన్వీనర్ గంజి అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



రూరల్ సీఐకు ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గొడవలను ప్రేరేపిస్తున్న లోకేష్

ఆత్మకూరు: టీడీపీ నేత లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో గ్రామాల్లో గొడవలు ప్రేరేపిస్తూ, శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా కోకన్వీనర్ గిరీష్‌రెడ్డి, రూపేష్, ఆవుల రాజశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నారా లోకేష్‌పై చర్యలు తీసుకోవాలని వారు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జనార్దన్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ పాదయాత్ర సమావేశాల్లో నారా లోకేష రాష్ట్రంలో ఎవరిపై ఎక్కువ కేసులు ఉంటే వారికి టికెట్లు ఇస్తామని, 2019 నుంచి 2024 సంవత్సరం వరకు ఏ కార్యకర్తపైన అయితే ఎక్కువ కేసులు నమోదు అవుతాయో వారికి తాము నామినేటెడ్ పదవులు ఇస్తామని రెచ్చగొట్టడం సరికాదని అన్నారు.

ఆదిలక్ష్మి సేవలు అభినందనీయం

అనంతపురం: ఒంగోలు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా పదోన్నతిపై బదిలీ అయిన ఆదిలక్ష్మి సేవలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం. ఉమా మోహన్ రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లాలోని రాయదుర్గం గ్రేడ్-1 శాఖ గ్రంథాలయాధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శిగా బదిలీ అయ్యారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆమెను సత్కరించారు. ఎల్ ఉమామోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆదిలక్ష్మి సమర్థవంతంగా విధులు నిర్వర్తించి, అందరి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎల్ఎం మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగ సంఘం నాయకులు ప్రతాప్‌రెడ్డి, రవికుమార్ నాయుడు, గోవిందు, శివశంకర్, భాస్కర్, ఇంతియాజ్, వీరనారాయణ రెడ్డి, ఖాజామద్దీన్, భాషా, కావేరి, జయరాం, వేణుగోపాల్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌జేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా మంజునాథ్



అనంతపురం కల్చరల్: రాయలసీమ జర్నలిస్టు ఫోరం (ఆర్‌జేఎఫ్) జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో కోర్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆర్‌జేఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా బడిగి మంజునాథ్ (సాక్షి) ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి (సాక్షి టీవీ), గోవిందరాజులు, సహాయ కార్యదర్శులుగా సుధీర్, సురేష్, మధుసూదనరెడ్డి, మంజు, ఈసీ మెంబర్లుగా వెంకటేష్, వంశీ, రహంతుల్లా, మురళీ, గోగుల ఆంజనేయులు తదితరులు ఎంపికయ్యారు. కార్యక్రమంలో ఆర్‌జేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంచెం ప్రభాకరరెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు నాగరాజు, ఉపాధ్యక్షుడు గాజుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోర్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆర్‌జేఎఫ్ పని చేస్తుందన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

అనంతపురం: 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంఈఓ, పీడీ,పీఈటీలతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి నవంబర్ 8వ తేదీ వరకు అన్ని గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, బ్యాడ్మింటన్ , క్రికెట్ పోటీలు యువతీ, యువకులకు నిర్వహించనున్నారు. క్రీడాకారుల నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభించనున్నారు. 15 ఏళ్లు దాటిన క్రీడాకారులు, ఔత్సాహికులు (ప్రభుత్వ ఉద్యోగులు , వలంటీర్లు మినహా) అర్హులు అని పేర్కొన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సాధారణ క్రీడా పరికరాలు, మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు నాణ్యమైన క్రీడా పరికరాలు ఉచితంగా అందజేస్తామన్నారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి జే వరప్రసాదరావు, ముఖ్య శిక్షకులు పి. నరసింహా రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

వినాయక చవితి ఉత్సవాలకు సన్నాహాలు

అనంతపురం కల్చరల్: వచ్చేనెల 18 నుంచి 22 వరకు వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు పరుచూరు రమేష్ తెలిపారు. గీతామందిరంలో ఉత్సవ సమితి విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన పరుచూరు రమేష్ మాట్లాడుతూ కొన్ని క్యాలెండర్లలో తిథుల ప్రకారం వినాయక చవితి ఎప్పుడనేది గందరగోళంగా ఉందని, తిరుమల తిరుపతి దేవస్థానాల పంచాంగ కర్తలు సూచించిన ప్రకారం ఈనెల 18 నుంచి ఐదు రోజుల పాటు వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. 21న మహా సహస్ర మోదుక విఘ్నేశ్వర హోమం, మరుసటి దినం నిమజ్జనం ఉంటుందన్నారు.

మత్తుకు బానిస కాకుండా చర్యలు తీసుకోండి

• అధికారులకు కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశం

అనంతపురం అర్బన్: మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాలకు యువత బానిస కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎమ్.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ కె.శ్రీనివాసరావుతో కలిసి నార్కో కోఆర్డినేషన్ (ఎన్‌సీఓఆర్‌డీ) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల నుంచి ఏవైనా ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఎక్సైజ్, సెబ్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వాడకంపై జేఎన్‌టీయూ, ఎస్కేయూల్లో సమావేశంలో ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. రైల్వే స్టేషన్లలో గంజాయి రవాణాపై తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ, డీఎంహెచ్ఓ యుగంధర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ డీడీ కుష్బూ కోఠారి, ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, డీటీడబ్ల్యూఓ అన్నాదొర, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ రసూల్, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి, చిత్రంలో ఎస్పీ శ్రీనివాసులు, అధికారులు

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

అనంతపురం అర్బన్: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రధానంగా బ్లాక్ స్పాట్ వద్ద అభివృద్ధి పనులను రెండు నెలల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఎమ్.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎస్పీ కె.శ్రీనివాసరావు, రవాణాశాఖ ఉప కమిషనర్ వీర్రాజుతో కలిసి జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 39 బ్లాక్ స్పాట్లను ప్రమాదరహిత ప్రాంతాలుగా మార్చేందుకు అనవరమైన పనులు రెండు నెలల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో రహదారి భద్రత గురించి తెలియజేసేలా డిజిటల్ స్క్రీన్లను ఏర్పాటు చేయాల్నారు. కలెక్టరేట్, శ్రీకంఠం సర్కిల్ వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో సీపీఓ ప్రశాంత్‌కుమార్, డీఎంహెచ్ఓ యుగంధర్, పీఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ ఓబుళరెడ్డి, ఆర్‌టీఓ సురేశ్‌నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.